రసాభాసగా పీఏసీఎస్ సమావేశం



కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు

- ప్రస్తుత పాత పాలకవర్గాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు
- రైతులకు ట్రాన్స్‌పోర్టు డబ్బులు చెల్లించాలని ఆందోళన

నర్వ: మండల పీఏసీఎస్ పాలకవర్గ సమావేశం శనివారం ఉదయం 10గంటలకు చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం 11గంటలకు రైతులతో జరిగిన సమావేశం రసాభాసగా మారింది. గత పాలకవర్గ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రస్తుత పాలకవర్గ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిల ఆరోపణలు, ప్రత్యారోపణలతో సమావేశం పూర్తిగా దద్దరిల్లింది. రైతుల ట్రాన్స్‌పోర్టు డబ్బులు చెల్లించాల్సిందేనంటూ రైతులు, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు సమావేశంలో ప్రస్తుత పాలకవర్గాన్ని నిలదీయడంతో చర్చకాస్త వేడెక్కింది. ట్రాన్స్‌పోర్టు డబ్బులు రూ. 49లక్షలు రైతులకు చెల్లిస్తామని పాలకవర్గం హామీ ఇవ్వకపోవడంతో రైతులు పెద్దఎత్తున ఆందోళన దిగారు. దీంతో వారికి కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు మద్దతు తెలిపి కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో సింగిల్ విండో ప్రాంగాణమంతా నినాదాలతో దద్దరిల్లింది. పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను, ఆయా పార్టీల నాయకులను అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ముందస్తుగా ఎటువంటి ఆందోళనలు జరగకుండా బందోబస్తుకు మరికల్ సీఐ రాజేందర్, ఎస్‌ఐలు కురుమయ్య, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మన్న, ఎంపీపీ జయరాములుశెట్టి, బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్‌లు కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నయ్యసాగర్, శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకోసం పాటుపడుతా..

మాజీ పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో తన అనుచరవర్గం, రైతులతో కలిసి మాట్లాడారు. సొసైటీలోని ప్రతి పైసా రైతులకే చెందిందన్నారు. రైతులకు రావాల్సిన ట్రాన్స్‌పోర్టు డబ్బులు రైతులకు అందే వరకు విశ్రమించనన్నారు. సొసైటీ అభివృద్ధికోసం ఎంతో కృషిచేసిన తనపై నిందలు వేయడం సరికాదన్నారు. ఈ సందర్భంగా నాయకులు రామన్‌గౌడ్, విజయ్, జనార్దన్, అజిత్‌సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

ఓపెన్‌స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

మరికల్: తెలంగాణ ఓపెన్‌స్కూల్ ఈ విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ పదోతరగతి, ఇంటర్‌లో చేరేందుకు అడ్మిషన్లు ప్రారంభమైందని కో –ఆర్డినేటర్ చెన్నారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 10లోపు అడ్మిషన్లకు చివరి గడవన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



కోస్గి: ప్రస్తుతం వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యురాలు కిష్టమ్మ సూచించారు. ఈ మేరకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులు, సిబ్బంది, అధికారులకు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. సాధారణ వైద్యపరీక్షలుచేసి అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, చైర్‌పర్సన్ మ్యాకల శిరీష, మేనేజర్ శంకర్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

మక్తల్: పట్టణంలోని లయన్స్‌క్లబ్‌బీమా అధ్యక్షుడు అంబాదాస్‌రావు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో వైద్యసిబ్బంది వందమందికి డయాబెటిక్ పరీక్షలు చేయగా 60మంది మధుమేహం వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. వ్యాధికి సంబంధించిన ఆహారపు అలవాట్లు తీసుకోవాల్సిన తగుజాగ్రత్తల గురించి సూచించారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ రమేష్, రవికుమార్, అంజన్‌ప్రసాద్, పృద్వీరాజ్, కట్ట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లును ఆమోదించాలని ధర్నా

కోస్గి: ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తూ అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడాన్ని నిరసిస్తూ శనివారం ఆర్టీసీకార్మికులు, సిబ్బంది ధర్నా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ డిపోలో నల్ల బ్యాడ్జీలు ధరించి చేసి, గవర్నర్ ఆర్టీసీ విలీన బిల్లును వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పవమాన హోమం

నారాయణపేట రూరల్: పట్టణంలోని మూల హనుమాన్ ఆలయంలో శనివారం పవమాన హోమం భక్తమండలి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం వేదపండితుల మంత్రోచ్ఛరణలతో పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, మహామంగళహారతి నిర్వహించి పవమానహోమం చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు సర్వదర్శనం కల్పించి అన్నదానం చేశారు.

కండ్లకలక వ్యాధిపై అవగాహన



కోస్గి: మండలంలోని ముశ్రీఫా జెడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులకు కండ్ల కలకవ్యాధిపై శనివారం ప్రత్యేక అవగాహన నిర్వహించారు. ఈమేరకు చిత్రపటాలతో వ్యాధివ్యాపించే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. పాఠశాల సైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని జాగ్రత్తలు పాటిద్దాం..కండ్ల కలకను నివారిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, మాదవరెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

పరేడ్‌తో శారీరక ధృఢత్వం



నారాయణపేట రూరల్: పోలీసుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమైందని, అందుకు ప్రతి ఒక్కరూ వీక్లి పరేడ్‌లో భాగస్వాములు కావాలని ఆర్ఐ కృష్ణయ్య అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ మైదానంలో శనివారం ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు వీక్లి పరేడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి పోలీసు ప్రతిరోజు వ్యాయామం చేయాలని, వారానికి ఒకసారి పరేడ్ నిర్వహించడంతో శారీరక ధృఢత్వాన్ని పొందవచ్చని అన్నారు. అదేవిధంగా పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి అవగాహన కల్పించారు. అంతకుముందు గౌరవ వందనం స్వీకరించారు. ఆర్ఎస్ఐ శివశంకర్, రిజర్వ్‌డ్ జిల్లా పోలీసులు పాల్గొన్నారు.

అసత్యపు ఆరోపణలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఊట్కూరు: మక్తల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని రైతుబంధు మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. నియోజకవర్గంలో మక్తల్, అమరచింత, ఆత్మకూరు మూడు మున్సిపాలిటీలు చేసిన ఘనత ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిదే అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డికి స్థానిక సమస్యలపై అవగాహన లేదని ఆరోపించారు. ఆయన మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిపై ఏనాడు ఆకాంక్షించలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, నాయకులు గోవిందప్ప, షబ్బు, పి మోహన్‌రెడ్డి, ఆర్ హన్మంతు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న ఎంపీటీసీ బస్వరాజ్

దామరగిద్ద: ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని న్యాయవిజ్ఞాన సదస్సు పారా లీగల్ వాలంటీర్ రూపిక అన్నారు. శనివారం మండలంలోని కాన్‌కుర్తిలో న్యాయవిజ్ఞాన అవగాహన నిర్వహించి మాట్లాడారు.. న్యాయసహాయం న్యాయవాద తీర్పుఅమలు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టం, విత్తనఎరువుల చట్టం, భూమిసాగు విధానం వంటివాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ, ఎంపీటీసీ బస్వరాజ్, జ్ఞానేశ్వర్, పంచాయతీ కార్యదర్శి రవి, అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, అనురాధ, సూర్యకాంతం, లక్ష్మమ్మ, లాలప్ప, అశోక్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి



డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఏఎన్ఎంలు

నారాయణపేట రూరల్: సెకండ్ ఏఎన్‌ఎంలను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ నాయకులు వెంకట్రామారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వైద్యాధికారి కార్యాలయం ఎదుట ఆందోళన చేసి డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న వారు రెగ్యూలర్ చేయాలని కోరుతూ ఆందోళన చేస్తున్న పట్టించుకోవడంలేదన్నారు. కార్యక్రమంలో బలరాం, సావిత్రమ్మ, అనురాధ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వెలుగు అభ్యాసమిత్ర నోట్‌పుస్తకాల పంపిణీ



మాగనూర్‌లో రాగిపిండిని అందిస్తున్న హెచ్ఎం



పుస్తకాలను పంపిణీ చేస్తున్న నోడల్ అధికారి

దామరగిద్ద: వెలుగు అభ్యాసమిత్ర నోట్‌పుస్తకాలను ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి బాలాజీ ఆధర్యంలో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో శనివారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 5200మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. అభ్యాసన పత్రాల ద్వారా ప్రణాళిక ప్రకారం ప్రతి రోజు మొదటి పిరియడ్‌లో 45 నిమిషాల పాటు విద్యార్థుల కింది తరగతి భోదన నిర్వహించి వెలుగు అభ్యాస మిత్రవర్క్ బుక్‌పూర్తి చేయాలన్నారు. బాపన్‌పల్లిలో రిసోర్సు పర్సన్ భాస్కర్ రెడ్డి, అపర్ణ వెలుగుకార్యక్రమ నిర్వహణపై పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో హెచ్ఎం అశోక్‌కుమార్, సీఆర్‌పీలు మహిపాల్, సీసీఓ నాగేందర్, నరేష్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

నర్వ: కలెక్టర్ చొరవతో వెలుగు అభ్యాసనమిత్ర నోట్‌పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు నోడల్ అధికారి రాజేష్‌కుమార్ తెలిపారు. శనివారం నోట్‌పుస్తకాలను ఆయా పాఠశాలల హెచ్ఎంలకు ఎమ్మార్సీలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి రెండు నోట్ బుక్కులను అందించి వారితో రోజువారిగా వర్క్ చేయించాలని సూచించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రాజేష్‌కుమార్, ఎమ్మార్సీ సిబ్బంది రైసాబాను, హెచ్ఎంలు సూరం వెంకటేష్, సత్యనారాయణరెడ్డి, మల్లేష్, శ్రీనివాసులు, తిరుపతయ్య, రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల వనరుల కేంద్రంలో కలెక్టర్ సహకారంతో వెలుగు అభ్యాస కరదీపికలో భాగంగా 2– 5వ తరగతి ప్రతివిద్యార్థికి రెండుచొప్పున నోట్‌పుస్తకాలను హెచ్ఎం నర్సింహులు, డీఆర్‌పీ రాఘవేంద్ర ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. వీటితోపాటు 6–10వ తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, రాగిపిండి, రాగిబెలాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరాజ్, దీప, స్వప్న, బాలరాం, సీఆర్పీలు కృష్ణయ్య, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ నాయకుల ముందస్తు అరెస్టు



మాగనూర్‌లో ముందస్తుగా అరెస్టును నిరసిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు



పోలీస్ స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు

మాగనూర్: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్‌కు బయలుదేరిన టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రాములును స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ.. సెలవుల్లో డ్యూటీ చేసిన ఉపాధ్యాయులకు వీక్ ఆఫ్ వర్తింపజేయాలని వీటితోపాటు మరికొన్ని డిమాండ్లతో చలో హైదరాబాద్‌కు ఇచ్చిన పిలుపు మేరకు బయలుదేరిన తమను ఇలా అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు.

కోస్గి: గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం ఉపాధ్యాయ పోరాట సమితి పిలుపుమేరకు హైదారబాద్‌లో జరిగే ధర్నాకు వెళ్లకుండా శనివారం టీఎస్‌యూటీఎఫ్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టుచేసిస్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో జిల్లా అధ్యక్షుడు శివరాములు, మండల బాధ్యులు రాములు, నర్సింహులు, ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



కోస్గి: గుండుమాల్ మండల పరిధిలో హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర చేపట్టిన కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటితిరిగి ప్రచారం చేశారు. ఈ మేరకు వారు కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి పాలనను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ వార్ల విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు విక్రంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సురేష్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

పరిశ్రమ ఏర్పాటుచేయాలి

మద్దూరు: కోడంగల్ నియోజకవర్గం కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉంది. యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు, హైదరాబాద్ లాంటి పట్టణాలకు వలస వెళ్తున్నారు. వీరిని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో పరిశ్రమను ఏర్పాటుచేస్తే యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని శనివారం జరిగిన అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడారు. దీనికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమాధానం ఇస్తూ తగుచర్య నిమిత్తం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని సభలో తెలిపారు.

తాగునీటికోసం ఇబ్బందులు

ధన్వాడ: మండలంలోని కిష్టాపూర్‌లో గత 15రోజులుగా మిషన్‌భగీరథ తాగునీరు రాక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో గ్రామపంచాయతీ నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



జీపీఎస్ సమస్యలు పరిష్కరించాలి



జెడ్పీసీఈఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల జీపీఎఫ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప డిమాండ్‌చేశారు. శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో జెడ్పీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. అనంతరం జెడ్పీ సీఈఓ జ్యోతికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో దేవేందర్, రమేష్, గజలప్ప, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అనుమతులివ్వాలి



ఇసుక టిప్పర్లను అడ్డుకుంటున్న నాయకులు

మాగనూర్: మండల కేంద్రంలోని ఇళ్ల నిర్మాణానికి ఇసుక అనుమతులివ్వాలని డీవైఎఫ్ఐ నాయకులు బాలు, రాఘవేంద్ర డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని రైల్వేవంతెన వద్ద నడుస్తున్న ఇసుక టిప్పర్లను వారు అడ్డుకున్నారు. వారు మాట్లాడుతూ.. తమ గ్రామంలోని వాగునుంచి ఇసుక తరలిస్తూ వ్యాపారం చేస్తున్న అధికారులు, గ్రామంలోని ఇళ్లకు ఇసుక అనుమతులు అడిగితే ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తహసీల్దార్‌కు పంచాయతీ కార్యదర్శి ద్వారా ఇళ్లనిర్మాణానికి అనుమతిపత్రం అందజేసిన, ఇసుక అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. అయితే మైనింగ్ ఆర్ఐ రమేష్ ఫోన్ ద్వారా ప్రతి మంగళవారం ఇంటినిర్మాణానికి ఇసుక అనుమతులు ఇస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

ఘనంగా దేవరి మల్లప్ప జన్మదిన వేడుకలు



దేవరి మల్లప్పపే శాలువాతో సన్మానిస్తున్న నాయకులు

మక్తల్: తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర ట్రేడింగ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవరిమల్లప్ప జన్మదిన వేడుకలు శనివారం మండలంలోని గుడిగండ్లలో ఘనంగా జరిపారు. కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు మల్లప్పను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటానన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకునేలా కృషిచేయాలని సూచించారు. అనంతరం పలువురు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్, శ్రీనివాస్‌గుప్తా, మహిపాల్‌రెడ్డి, నాగరాజు, తాయప్ప, రాజు, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, లింగప్ప, శ్రీధర్‌గౌడ్, సాయిబాబా, అయ్యప్ప, సుధాకర్, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



మాగనూర్‌లో మాట్లాడుతున్న స్వర్ణలత



కోస్గిలో మాట్లాడుతున్న వైద్యాధికారిణి కిష్టమ్మ

మాగనూర్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని సూపర్‌వైజర్ స్వర్ణలత అన్నారు. శనివారం మండలంలోని కొత్తపల్లి, కోల్పూర్, మందిపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాలవారోత్సావాల్లో భాగంగా గర్భిణి, బాలింతలకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, ఆరునెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని, బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు వెంకటమ్మ, తిమ్మప్ప, జాయప్రద, ఎంపీటీసీలు బంగి లక్ష్మీ, శ్యామలదేవి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్, అవుసలోనిపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సావిత్రమ్మ మాట్లాడుతూ.. తల్లిపాలు పుట్టినబిడ్డకు అమృతం లాంటిదని, బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలు తప్పమరేదీ అందించకూడదన్నారు. బాలింతలు, గర్భిణులు విధిగా ఆకుకూరలు, గుడ్లు, పాలు, మొలకెత్తిన విత్తనాలను పౌష్టికాహారంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సాయికుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీత, అంగన్‌వాడీ టీచర్లు యశోద, శ్రీలత, ఏఎన్‌ఎం గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని సీడీపీఓ సరోజినీమట్ట అన్నారు. శనివారం మండలంలోని కాచ్‌వార్, లింగంపల్లి, జక్లేర్, గుర్లపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాలొన్న సీడీపీఓ మాట్లాడుతూ.. పోషకార లోపాన్ని అధిగమించడానికి తల్లిపాలు బిడ్డకు చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, సూపర్‌వైజర్ మహేశ్వరి, రాజేశ్వరి, సర్పంచ్ పెద్దలక్ష్మి, కార్యదర్శి మౌనిక, అంగన్‌వాడీ టీచర్లు నవీన, లక్ష్మి, చంద్రకళ, మహేశ్వరి, ముంతాజ్, సుశీల, భాగ్యమ్మ, భీమమ్మ పాల్గొన్నారు.

కోస్గి: పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని వైద్యాధికారిణి కిష్టమ్మ అన్నారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో తల్లిపాలవారోత్సవాలలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. ముర్రుపాలలో రోగనిరోధక శక్తి ఉంటుందని బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి ముర్రుపాలు తాపించాలన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సరోజ, కౌన్సిలర్లు బాలేష్, శ్రీను, అంగన్‌వాడీలు చంద్రకళ, అనసూయ, పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని అంగన్‌వాడీలో శనివారం తల్లిపాలవారోత్సవాలు నిర్వహించారు. గర్భిణి, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు శ్రీలక్ష్మి, శాంతి, భూదేవి, సావిత్ర, లక్ష్మి పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: పట్టణంలోని గీతా ఆస్పత్రిలో బాలింతలకు ఉచితంగా బేబి కిట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని, రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. అనంతరం 30మంది బాలింతలకు బేబి కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

యూత్‌కాంగ్రెస్ నాయకుల అరెస్టు



నీరజ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

నర్వ: రాష్ట్రయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తారన్న నేపథ్యంలో శనివారం మండలయూత్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపీటీసీ నీరజ్‌ను ఉందేకోడ్‌లో ఆయన స్వగృహంలో అరెస్ట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతిచెల్లించాలని డిమాండ్‌చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు అక్రమంగా అరెస్టుచేయడం సమంజసం కాదన్నారు. అనంతరం మధ్యాహ్నం 2గంటలకు ఆయనను వదిలిపెట్టారని పేర్కొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేయాలి



ప్రిన్సిపాల్‌తో వివరాలు తెలుసుకుంటున్న రాజు

మరికల్: ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలైనా విద్యార్థులకు నోట్‌పుస్తకాలను అందజేయకపోవడంతో బీసీ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లాఅధ్యక్షుడు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని జ్యోతిబాపులే పాఠశాలలను సందర్శించారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం బలహీన వర్గాలపైనే కాకుండా గురుకులాల విద్యార్థులపై సవతితల్లి ప్రేమచూపడం న్యాయం కాదన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు నోట్‌పుస్తకాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లింగంగౌడ్, రాములు, తిరుపతయ్య, రాజు, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.